మహిళా విముక్తికి విప్లవ పోరాట మార్గమే పరిష్కారం

పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు యస్.కృష్ణవేణి

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : మహిళా విముక్తికి, వ్యవస్థ సమూల మార్పు కోసం సాగే విప్లవాత్మకమైన పోరామే పరిష్కారం మినహా ఇంకో దారి లేదని ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యూ) జిల్లా అధ్యక్షులు యస్.కృష్ణవేణి అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం మార్చి8 సందర్భంగా శ్రీకాకుళం మండలం తంగివానిపేటలో పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహిళల ర్యాలీని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. భారతదేశానికి ప్రజ్వలమైన మహిళా ఉద్యమ చరిత్ర ఉందన్నారు. తెభాగా, పున్నప్రా, వాయిలార్ రైతాంగ పోరాటాలు మొదలుకొని లక్షలాదిమంది మహిళలు ఆదివాసీ ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. జాతీయోద్యమంలో తమ వంతు పాత్రను మహిళలు నిర్వహించారనీ తెలంగాణ, నక్సల్బరీ, శ్రీకాకుళ రైతాంగ పోరాటాలలో మడమ తిప్పని వీర వనితల సాహసం, ప్రాణ త్యాగం అనేకమంది మహిళలను విప్లవోద్యమాల వైపు ఉత్తేజపరిచిందనీ వివరించారు. వాటి కొనసాగింపుగా జరిగిన గోదావరీ లోయ ప్రతిఘటనా పోరాటం మహిళల వీరోచిత పాత్రకు ప్రాణం పోసింది. ఆ పోరాట ప్రాంగణంలోనే ఊపిరి పోసుకొన్నది ప్రగతిశీల మహిళా సంఘం. అర్ధ శతాబ్దంగా విప్లవ మహిళా ఉద్యమ ధార ప్రగతిశీల మహిళా సంఘం రూపంలో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్యన తారాడింది. రెండున్నర తరాల మహిళల సామాజిక గతిపై ముద్ర వేసింది. శ్రామిక మహిళా శ్రేణుల మధ్య వెల్లువై ప్రవహించింది. ఆ ప్రవాహాన్ని అనుసరించిన మహిళలు సమాజాన్ని ఆకళింపు చేసుకొని ఆ వెలుగులో తమ సమస్యలను చూసుకోగలిగారు. ప్రగతిశీల మహిళా సంఘం మహిళా విముక్తి పరిష్కారానికి విప్లవాత్మకమైన పోరాటం మినహా ఇంకో దారి లేదని చెప్పిందన్నారు. సంస్కరణలు తాత్కాలికమైనవే అనీ, కరుడు కట్టిన పురుష స్వామ్యాన్ని కరిగించటానికి సమాజం సమూ లంగా మారటం తప్ప ఇంకో దారి లేదని తేల్చిచెప్పిందన్నారు. ఆ ప్రస్థానంలో ఎందరో అమర వనితలు నేలకొరిగారనీ పంచాది నిర్మల, స్నేహలత, అంకమ్మ లాంటి వందలాది మహిళలు తమ ప్రాణాలను ఈ కర్తవ్యంలో భాగంగా సమర్పించారని తెలిపారు. పదేళ్ల మోడీపాలన, నాలుగున్నరేళ్ళ జగన్ పాలనలో మహిళా హక్కులు అడుగంటాయని విమర్శించారు. 114వ శ్రామిక మహిళా పోరాట దినం స్ఫూర్తితో విప్లవ పోరాటంలో మరింత తెగువతో మహిళలు సాగాలని కృష్ణవేణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, ఏ ఐ కె యం యస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తాండ్ర ప్రకాష్, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్, పీవైయల్ జిల్లా కన్వీనర్ సార జగన్ మాట్లాడారు. ప్రగతిశీల దళిత వేదిక (పిడియఫ్) నాయకులు డి.అప్పారావు, బి.అప్పారావు, చిన్నారావు, అప్పలరాజు, రాజు, బాలు, గన్నిరాజు, పలువురు ప్రగతిశీల మహిళలు పాల్గొన్నారు.

పురుషులతో సమానంగా మహిళలు రాణించాలి : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర - పలాస : మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని జిల్లా ఎస్పి జి.ఆర్.రాధిక అన్నారు. శుక్రవారం పలాస మండలం రెంటికోట గ్రామం లో మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రి అద్వర్యంలో ఏర్పాటు చేసి వైద్య శిభిరంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 365 రోజులలో ఒక్కరోజే మహిళాధినోత్సవం కావడాన్ని తనకు సంతృప్తిగా లేదని ప్రతీ రోజు మహిళా దినోత్సవంగానే తాను భావిస్తానన్నారు. పురుషులతో సమానంగా రాజకీయాల్లో, చట్టసభలలో, క్రీడలు వంటి రంగాలలో సమానంగా చూడాలని, రాజ్యాంగంలో ఆర్థకల్ 14 ప్రకారం లింగబేదాలు. కులమతాల తేడాలు లేకుండా మహిళకు గుర్తించాలన్నారు. ఎంతో మంది మహిళలు, సంఘ సంస్కర్తలు అంతర్జాతీయంగా ఎన్నో పోరాటాలు చేశారని వారి పోరాటాలు, త్యాగాలను గుర్తు చేసుకునే వేదిక మార్చి 8న మహిళా దినోత్సవమని,వారి త్యాగాల ఫలాలను మనం నేడు అనుభవిస్తున్నామని అన్నారు. గతంలో మహిళలు ఎంతో అణచివేతకు గురయ్యారని మహిళలు పిల్లలను జన్మనిచ్చి. వారికి పెంచి పెద్దవారు చేసిన యంత్రంగానే భావించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి ప్రతీ ఏడాది ఒక కొత్త బృందం ను ఏర్పాటు చేస్తుందని ఈ ఏడాది మహిళలపై పెట్టుబడి పెట్టండి వారిని అభివృద్ధి చెయ్యండి అనే అంశంను బృందంగా ఎంచుకోవడం జరిగిందన్నారు. పురుషులు అయితే ఏదో ఒక్కపనికే పరిమితం అవుతారని, మహిళలు ఇంటి బాధ్యతల నుంచి ఉద్యోగ, వ్యాపార వంటి బాధ్యతలు కూడా చేపట్ట గలదని ఐక్యరాజ్యసమితి గుర్తించిందన్నారు. ఎంతో మంది త్యాగ ఫలితంగా వచ్చిన మహిళ సమాన హక్కును అందరూ వినియోగించుకొని అన్ని రంగాలలో రాణించాలని ఆమె కోరారు. వైద్య శిభిరంలో 300 మహిళలకు వివిద చికిత్సలు నిర్వహించారు. అదే విదంగా బాలబాలికలు వివిద సాంసృతిక కళలను ప్రదర్శించారు. పేద మహిళలకు ఎస్పి చేతులు మీదుగా బట్టలు పంపిణీ చేశారు. సాంసృతిక కళలను ప్రదర్శించిన బాల బాలికలకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాసనపురి తిరుమలరావు, డీస్పీ నాగేశ్వర రెడ్డి. సిఐ విజయానంద్. పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.

'విపక్షాల కుయుక్తులను తిప్పికొట్టండి'

విశాలాంధ్ర - జలుమూరు / సారవకోట : విపక్షాల కుయుక్తులను తిప్పికొట్టండి మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పిలుపు నిచ్చారు. శుక్రవారం సారవకోట వైఎస్సార్సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ హోదాలలో ఉన్న పార్టీ కేడర్‌తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు పాలనలో 600 హామీలిచ్చి విస్మరించారన్నారు. ఎన్నికల ముందు బాబుకు సామాజిక న్యాయం గుర్తుకు వస్తుందన్నారు. సామాజిక న్యాయం సాధించడమే వైసీపీ ధ్యేయమన్నారు. చంద్రబాబు ఓట్లకోసం మాత్రమే సామాజిక న్యాయం అనే పదాన్ని వాడుతారని పేర్కొన్నారు.

సహకార స్టోర్స్ మహాజన సభ వాయిదా

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శుక్రవారం జరగాల్సిన ప్రభుత్వ ఉద్యోగుల సహకార స్టోర్స్ మహాజన సభ అనివార్యకారణాల వలన వాయిదా పడిందని, మరల మార్చి 10న ఆదివారం ఉదయం 10.30 గంటలకు బొందిలీ పురం లోని సంఘ కార్యాలయం నందు మహాజన సభ జరిపించుటకు సంఘ మేనేజరు జి.లక్ష్మణ కుమార్ తెలిపారు. ఈ సమావేశంనకు సంఘ సభ్యులు అందరూ హాజరయ్యి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మహిళ చదువుతోనే సాధికారిత

- విజ్ఞానవంతమైన ఆంధ్రప్రదేశ్ కావాలి
- జాతీయ మహిళా దినోత్సవం లో రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : మహిళల చదువు తోనే సాధికారిత సాధించ వచ్చని తద్వారా నే విజ్ఞాన వంతమైన ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణం జరుగుతుందని జిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్ధి కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్మీడియట్ పాసైన బాలికలు పై చదువులకు బ్యాంకుల ద్వారా లోను పొందాలంటే వారికి జనసేన టిడిపి ఉమ్మడి నిర్ణయం మేరకు ప్రభుత్వమే వారికి షూరిటీ కల్పించు వడ్డీని కూడా ప్రభుత్వమే భరిస్తుం దని తెలిపారు. అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచి కలల కోర్కెల పథకాన్ని అమలు చేస్తామన్నారు. ప్రోత్సాహం కల్పించడమే లక్ష్యంగా చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఆధ్వ ర్యంలో పథకాలు రూపొందించటం హర్షనీ యమని టిడిపి లీగల్ సెల్ ప్రతినిధి కనితి విజయలక్ష్మి బాయి అన్నారు. ప్రతిభా దారిత చదువుల కోసం ఉమ్మడి నిర్ణయం ద్వారా ప్రోత్సాహకం కల్పించడం మహిళలకు మేలు అయిందన్నారు. చదివే సమర్థత ఉన్న చది వించ లేని పేదరికంలో ఉన్నవారికి ఈ పథకం ఎంతో ఉపకరిస్తుందని మాజీ మున్సిపల్ ఉపాధ్యక్షులు కూన వెంకట రాజ్యలక్ష్మి అన్నారు. తలసరి ఆదాయం పెంపొందించు కునేందుకు మహిళలు చదువుకొని విజ్ఞాన వంతులు కావాలని ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత, సిమ్మ మాధవి, చింతాడ దమయం తి లు అన్నారు. జాతీయ మహిళా దినోత్స వం నుంచి ఇంటర్మీడియట్ రెండవ సంవ త్సరం రాస్తున్న బాలికలు, పాసైన వారు వారు 92612 92612 నంబర్కు మిస్డ్ కాల్ ఇచ్చి వారి పేర్లు రిజిస్టర్ చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

విదేశీ వన్య ప్రాణులను తరలిస్తున్న స్మగ్లర్ల అరెస్ట్

విశాలాంధ్ర - పలాస : కాశీబుగ్గ అటవీశాఖ రేంజ్ పరిధిలో విదేశీ వన్య ప్రాణులను తరలిస్తున్న ముగ్గురు అంతర్రాష్ట్ర ముఠా స్మగ్లర్లను ఇచ్ఛాపురం లోని పురుషోత్త పురం చెక్ పోస్ట్ దగ్గర పట్టుకొని అరెస్టు చేశామని కాశీబుగ్గ అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ ఏ మురళీ కృష్ణమ నాయుడు వెల్లడించారు. శుక్రవారం కాశీబుగ్గ అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. అస్సాంలోని కోతుల బ్రీడ్ సెంటర్ నుంచి రెండు కోతులను కొనుగోలు చేసిన కేరళ వాసి పశ్చిమ బెంగాల్‌కు చెందిన సౌరభ్ ముండల్, ధనుంజయ సింగ్ ముఖేష్ రామ్‌లతో ఆన్ లైన్ లో వెహికల్ బుక్ చేసుకున్నారని రేంజర్ తెలిపారు. వారితో తమిళ నాడు (చెన్నై) కు కోతులను చేర్చేలా కిరాయి కి బేరం కుదుర్చుకున్నారని చెప్పారు. కారులో సౌత్ ఆఫ్రికా లోని ఉగాండా పర్వత శ్రేణుల్లో సంచరించే అంతరించి పోతున్న అటవీ జాతి సంతతికి చెందిన రెండు అరుదైన సన్ టైల్డ్ మంకీ, మౌంటైన్ మంకీ, (ఎల్ హెూస్ట్) ఆడ మగ మంకీలను స్వాధీనం చేసుకుని కారును సీజ్ చేశామన్నారు. వన్య ప్రాణుల సంరక్షణ యాక్ట్ కింద వెస్ట్ బెంగాల్‌కు చెందిన సౌరభ్ ముండల్, ధనుంజయ సింగ్ ముఖేష్ రామ్ అనే ముగ్గురు స్మగ్లర్ల ను అరెస్ట్ చేసి ఇచ్ఛాపురం మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విధించారని ఫారెస్ట్ రేంజర్ మురళీ కృష్ణమ నాయుడు తెలిపారు.

జగతికి మూలం స్త్రీ : ఐసిడిఎస్ పిడి శాంతిశ్రీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వైద్యసేవలో ముఖ్య పాత్ర నర్సులదేనని, నర్సుల సేవలు వెలకట్టలేనిదని ఐసిడిఎస్ .పిడి శాంతిశ్రీ అన్నారు. స్థానిక బాపూజీ కళామందిర్ లో శుక్రవారం న్యూశ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వైద్యశాలలో చేరిన రోగులకు వారి శారీరక అవసరాలను నిర్వర్తించటానికి, ఆరోగ్య పరిస్థితులకు తగిన చికిత్స చేయడానికి నర్సులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారని, కరోనా విపత్తు కాలంలో వీరు చేసిన సేవలు అమూల్యమన్నారు. విశిష్ట అతిధి శ్రీకాకుళం ఎస్.ఐ మొజ్జాడ ప్రవల్లిక మాట్లాడుతూ నర్సుల పాత్ర వెలకట్టలేనిదని, ప్రతి ఏడాది మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నిర్వహిస్తారని, వారి చేసిన త్యాగానికి ఫలితంగా నర్సు వృత్తి అనేది వైద్య రంగానికే వన్నె తెచ్చిందన్నారు. మహిళా దినోత్సవం రోజున నర్సులను గౌరవిస్తూ, వారి సేవలను గుర్తించిన న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు మేనేజర్ డా.టి. మణికంఠ రావు ని వక్తలందరూ అభినందించారు. నగరంలో ప్రముఖ వైద్యురాల బృందాన్ని, నర్సుల బృందాన్ని, ప్రశంసా పత్రాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి వారి విశిష్ట సేవలను ముఖ్య అతిధులందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శాసపు జోగి నాయుడు, లైన్స్ క్లబ్ అరసవల్లి వ్యవస్థాపకులు హారిక ప్రసాద్, జేసీఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్ష్యులు కూన అనిల్, జేసీఐ సన్రైజర్స్ దూసి సంతోష్, జెసి ఐ గ్రీన్ సిటీ పూర్వపు అధ్యక్ష్యురాలు మణిశర్మ, చేయూత మేమున్నాము అధ్యక్ష్యురాలు వారణాసి వెంకటలక్ష్మి, నగర ప్రముఖ వైద్యురాలు డా.లావణ్య, డా.జ్యోత్స్న, డా.బాల నరసింహ, డా. స్వర్ణలత, డా. పద్మావతి, డా. స్వర్ణలత, డా.వనజాక్షి, జెమ్స్ ఆసుపత్రి జ్యోత్స్న, డా.స్వర్ణలత, హెడ్ నుర్స్ చంద్రకళ, బి. ప్రభావతి, పి.ధనలక్ష్మి, బి. విజయకుమారి, ఎంవి. లక్ష్మీకాంతం, మహిళలు, విద్యార్థినులు, న్యూ శ్రీకాకుళ బ్లడ్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ కే.వెం రమణ, శివ, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర - మందస : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎపిఎం గొడవ ప్రసాద రావు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి సవర చంద్రమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పాల్గొని రాణిస్తున్నారని అన్నారు. అనంతరం ఎం.ఎస్ ఓ.బిలు జెడ్‌పిటిసిని ఘనంగా సన్మానించారు. బెస్టు వివోఏగా ఎన్.నాగమణి, మందస బెస్టు వివోగా బి.ఎస్.పురం వి.వోలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎం.ఎస్.అధ్యక్షులు కాంతమ్మ, ఎం.ఎస్ కోశాధికారి విజయశ్రీ, సిసిలు కిశోర్, ముఖలింగంలు పాల్గొన్నారు.

'ఆధ్యాత్మికతే మనోవికాసం'

విశాలాంధ్ర - పొందూరు : ఆధ్యాత్మికతే మనోవికాసమని, పూర్వ ఆచారాలు పటిష్టతకు సోఫా నాలవుతాయని వాసవి గ్లోబల్ స్పిరిచువల్ కౌన్సిల్ - గ్లోబల్ చైర్మన్ బండారు జై ప్రతాప్ కుమార్ అన్నారు. స్థానిక మల్లిఖార్జున దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని పై విధంగా అన్నారు. వాసవి గ్లోబల్ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా 102 శివాలయాల్లో అన్నప్రసాద కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. చతుర్దశి పర్యంతం లింగోద్భవ రూపుడైన పరమశివుడ్ని ఆర్యవైశ్య భక్తులందరూ నిష్టతో, త్రికరణ శుద్ధితో మహా శివున్ని ఆరాధించడం పేద, ధనిక భేదం లేకుండా ఈ సేవ కార్యక్రమంలో పాల్గొని భక్తజనులందరికీ ప్రసాద వితరణ ద్వారా ఆ మహా శివునిఅనుగ్రహం పొందే భాగ్యం కలిగిందన్నారు. వాసవి గ్లోబల్ స్పిరిచువల్ కౌన్సిల్ సంస్థ ఆధ్వర్యంలో సేవా ఉత్సవ్, సేవ్ టెంపుల్స్ నినాదంతో ప్రతీ ఒక్క ఆర్యవైశ్యుడు మీ పుట్టినరోజు, మీ పెళ్లి రోజు, మీ పిల్లల పుట్టినరోజు, మీ వ్యాపార ప్రారంభించిన రోజు, పర్వదినాలను మీ సమీప ఆలయాల్లో సేవా ఉత్సవాలు జరిపించాలని జై ప్రతాప్ పిలుపునిచ్చారు. తద్వారా ఆధ్యాత్మిక వికాసం, మనోధైర్యం, ఆత్మ విశ్వాసం, దేశభక్తి, దైవభక్తి బలంగా చేకూరుతాయని, పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దబడతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మేఘవరం సచివాలయంలో మేము సిద్ధం కార్యక్రమం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలము మేఘవరం సచివాలయంలో మేము సిద్ధం కార్యక్రమం పంచా యితీ సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాసరెడ్డి దర్శక త్వంలో జరిగింది. మేఘవరం, మరువాడ పంచాయితీలలో వాలంటీర్ లకు దిశ నిర్దేశం చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైకాపా నాయకుడు పరపటి మేనకేతన రెడ్డి, సంతబొమ్మాలి మండలం ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కిళ్ళి జగన్నాయుకులు, వైస్ ఎంపీపీ నక్క చింతామణి భీమారావు, ఎంపీటీసీ సూరాడ రాజారావు, మరువాడ ఇన్చార్జ్ గంట ఈశ్వరరావు, వైస్ సర్పంచ్ మంకు సింహాచలం, సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం క్షమయ్య, పీస పాపారావు, పంగ అప్పన్న, కూరాకుల అప్పారావు, కోడ దామోదరరావు, కన్వీనర్ పరపటి రవీంద్రనాథ్ రెడ్డి, గంట కుమార్, సూరాడ తిరుపతి రావు, చిధపాన శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆయుష్ వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర - అరసవల్లి : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉమారుద్రకోటేశ్వర ఆలయ ప్రాంగణంలో మెగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని శు క్రవారం నిర్వహించారు. ఆయుష్ కమిషనర్ ఎస్.బి.రాజేంద్రకుమార్ గింశెట్టి, ఆర్డిడి డాక్టర్ వై.శేఖర్ ఆదేశాలు మేరకు సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి.జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. కీళ్లవాతం, గ్యాస్ట్రిక్, శాశ్వకోశ వ్యాధులకు సంబంధించి మందులను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ సుంకరి కృష్ణకుమార్, వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలక్ట్ గవర్నర్ కొంక్యాన మురళీధర్ ప్రారంభించిన ఈ శిబిరంలో ఆయుర్వేద కాంపౌండర్ జె. చంద్రశేఖరరావు, యోగా శిక్షకులు గాయత్రీ, పి. మురళీ కృష్ణ, ఆయుష్ సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్లకు గాయాలు

విశాలాంధ్ర - పోలాకి : పోలాకిలో జరిగిన వైయస్సార్ చేయూత కార్యక్రమం అనంతరం తిరిగి స్వగ్రామం వస్తుండడంతో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వాలంటీర్లకు గాయా లయ్యాయి. శుక్రవారం గంగివలస పరిధిలో గల రోడ్డు పై వెళు న్న ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వాలంటీర్లు వాహనంను ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రియాగ్రహారంకు చెందిన వాలంటీర్లు అయిన పిరియా ఉష దాసరి నరసింహులు దొంకాన సివాసి లకు గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే నరసన్నపేట ప్రభుత్వ వైద్యశాలకు ప్రథమ చికిత్సకు తోటి బంధువులు తరలించారు. తీవ్ర గాయాలతో ఉన్న ఉషాకు మెరుగైన వైద్యం అందించాలని బంధువులు కోరుతున్నారు.

మహిళ హక్కుల రక్షణకై పోరాడుదాం..

ఉత్తరాంధ్ర మహిళా సంఘం అధ్యక్షురాలు నాగమణి పిలుపు

విశాలాంధ్ర - మందస : మహిళా హక్కులు రక్షణ కై ఐక్యం గా పోరాడుదామని ఉత్తరాంధ్ర మహిళా సంఘం అధ్యక్షురాలు పి.నాగమణి అన్నారు.శుక్రవారం అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినంను ఉత్తరాంధ్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో మండలం సువర్ణపురంలో నిర్వహించిన సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో స్త్రీలపై హింస రోజురోజుకు పెరిగిపోతున్నదని స్త్రీలు అనేక రూపాల్లో హింసకు గురై చనిపోతున్నారని, ఈ హింసకు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సంఘ ఉపాధ్యక్షురాలు యు.జ్యోతి మాట్లాడుతూ స్త్రీలపై జరుగుతున్న హింసకు సామాజిక ఆమోదం లభిస్తుందని, స్త్రీలను కొట్టవచ్చు అన్న హక్కు భర్తలకు ఈ సమాజం ఇచ్చిందని ప్రశ్నించారు. మహిళలంటే విలాస వస్తువుగా కోరికలు తీర్చే బానిసలుగా, పిల్లలకనే యంత్రాలుగా ఈ సమాజం పరిగణిస్తుందని, ఈ పితృస్వామిక ధోరణికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పత్తిరి దానేష్ మాట్లాడుతూ దశాబ్దాలుగా మహిళలు 33 శాతం రిజర్వేషన్ కోసం పోరాడి సాధించుకున్న బిల్లు 2029 నాటికి గాని వచ్చే అవకాశం లేదని, ఈ ఒక్క విషయము పరిశీలిస్తే ఈ దేశంలో రాజకీయ పార్టీలు ఎంతటి పురుషాధిపత్యం కలిగి ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు. ముఖ్యంగా స్త్రీలు నాలుగు రకాలుగా హింసకు గురవుతున్నారని ఒకటి కుటుంబ హింస, రెండు లైంగిక హింస, మూడు రాజకీయపరమైన హింస, నాలుగు రాజ్య హింస, ఈ నాలుగు హింసల్ని ప్రధానంగా ఎదుర్కొంటున్నారని వివరంగా తెలిపారు. పిడిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరాస్వామి మాట్లాడుతూ స్త్రీలు స్వేచ్ఛగా, భద్రతగా జీవించే వాతావరణం కావాలని, ఆ స్వేచ్ఛకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ప్రజా కళా మండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి నీలకంఠం, జిల్లా కార్యదర్శి చిరంజీవి, కుమార్‌లు పాల్గొన్నారు.

శివరాత్రి పర్వదినాన తెరిచిన స్కూళ్లు వివరాలు అందించండి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శుక్రవారం మహా శివరాత్రి పర్వదినాన శ్రీకాకుళం జిల్లాలో ప్రత్యేక తరగతులు పేరిట తెరిచిన స్కూళ్లు వివరాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు అందించాలని కమిషన్ సభ్యులు గొండు సీతారాం జిల్లా విద్యాశాఖాధికారులను ఆదేశించారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పిల్లలు సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే శివరాత్రి పర్వదినాన రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినప్పటికీ కొన్ని స్కూళ్లు యాజమాన్యాలు పెడచెవినపెట్టి యధేశ్చగా తరగతులు నిర్వహిస్తున్నట్టు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఆధారాలతో తమ కమిషన్ దృష్టికి తీసుకురావడాన్ని సుమోటాగా స్వీకరిస్తున్నట్టు తెలిపారు, రాష్ట్రంలో ఏ పాఠశాలకు సెలవులు పాటించడంలో ఎటువంటి ప్రత్యేక మినహాయింపులు ఉండబోవని అన్నారు,తమ కమిషన్ డేగ కళ్ళతో పర్యవేక్షణ జరుపుతోందని అన్నారు, అధికారులు అందించే నివేదిక ఆధారంగా ఆయా స్కూళ్ల గుర్తింపు రద్దుతో పాటు చట్ట ప్రకారం చర్యలకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసులు చేయనున్నట్టు సీతారాం తెలిపారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

విశాలాంధ్ర - కవిటి : ప్రతి మానవుడు తాను చేసిన కర్మ ప్రతిఫలాన్ని తప్పక అనుభవిస్తాడని కర్మయోగం విశిష్టత గురించి తెలియజేసేది త్రైత సిద్ధాంత భగవద్గీత మాత్రమేనని త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక బొద్దం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని ఇద్దివానిపాలెం,వరక,పెద్ద కర్రవాని పాలెం గ్రామంలలో శివరాత్రి పర్వదినం సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక బొద్దం కమిటీ అధ్యక్షుడు రామి నాయుడు మాట్లాడుతూ శివలింగం పైన ఉన్న మూడు విభూతి రేఖలు జీవాత్మ,ఆత్మ,పరమాత్మ లకు గుర్తు అని ఆత్మ ను ఆరాధిస్తే జీవుడు మోక్షం పొందుతాడని అందుకే మధ్య లో ఉండే విభూతి రేఖకు ఎర్రని బొట్టు పెడుతారని మూడు ఆత్మ ల వివరణ తెలుసుకోవడం ఆధ్యాత్మికంలో ముఖ్య మైన విషయం అని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాచారం కోసం కార్డెన్ సెర్చ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జిల్లా కేంద్రంలోని పెద్దరెల్లి వీధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటింటా కార్డెన్ చర్చ్ నిర్వహించారు. అపరిచిత వ్యక్తులు గాని, ఇండ్ల వద్ద లేని వ్యక్తులు గాని, సంచరించిన, వాహనాల రిజిస్ట్రేషన్లు, వాహనదారులు గుర్తించి సమాచారం ఇవ్వడం జరుగుతుందని ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అద్దెలు కోసం వచ్చిన, అనుమానస్పదం అనిపించిన వెంటనే పోలీసులకు సమా చారం ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఇంటింటికి వెళ్లి వారి యొక్క కుటుంబ సమాచారాన్ని సేకరించారు. అదేవిధంగా దొంగతనాలు దోపిడీలు హత్యలు మానభంగాలు ఇటువంటి అరాచక శక్తులు సంచరించడంతో ఈ కార్డెన్ చర్చి ద్వారా వారి యొక్క సమాచారాన్ని తెలుసుకోగలుగుతామని అందువల్ల ప్రజలు పూర్తి సహకారం అందించాలని పోలీసులు తెలిపారు. ఎస్సై హరికృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ బృందం ఇంటింటా తనిఖీలు నిర్వహించి సమాచారం సేకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పోలీసు బృందం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అతివలే అతీంద్రీయ శక్తులు

కొంక్యాన ట్రస్టు, లయన్స్, వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : అతివలే అతీంద్రీయ శక్తులని షిర్డీసాయి ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ మధుకర్ విలేకర్ అన్నారు. కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు, లయన్స్ క్లబ్ సెంట్రల్, మారుతీ వాకర్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో నగరంలోని షిర్డీసాయిబాబా మందిరంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు, వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలక్ట్ గవర్నర్ కొంక్యాన మురళీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ మధుకర్ విలేకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ అభివృద్ధిలోనూ, సమాజాభివృద్ధిలోనూ మహిళల పాత్ర కీలకమన్నారు. లయన్స్ మెంటార్ నటుకుల మోహన్, జర్నలిస్టు సంఘ నాయకులు కొంక్యాన వేణుగోపాల్, అధ్యక్షులు పొన్నాడ రవికుమార్, పూర్వ అధ్యక్షుడు బాడాన దేవభూషణరావు ప్రసంగించారు. డిప్యూటీ కలెక్టర్ ఎం.లావణ్య, వైశ్యరాజు రజని వివేకానంద, కోట సావిత్రమ్మ, పైడి రజని, తమ్మినేని ఉషారాణిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మారుతీవాకర్స్ కార్యదర్శి పొట్నూరు నాగేశ్వరరావు, యోగా శిక్షకులు టి.మురళీకృష్ణ, కోరాడ విశ్వనాథం, పైడి గోపాలరావు, కోట సరోజ, పి.మంగమ్మ, దుంపల కవిత, బెండి తులసి, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

పార్టీ సస్పెన్స్ పై స్పందించిన లోతుగెడ్డ

విశాలాంధ్ర - కొత్తూరు : పార్టీకి తాను ఎప్పుడు వ్యరేకి కాను ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిరంకుశ వైఖరికి మాత్రమే తాను వ్య తిరేకించాను దానికి నన్ను పార్టీ సస్పెండ్ చేయడం విచారకరమని కొత్తూరు వైస్ ఎంపీపీ వైసీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసి వరప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడారు నియోజిక వర్గం సమస్యలను ఆమె ఎప్పుడూ పట్టిం చుకోలేదు కొన్ని సంధర్భుల్లో ఆమె స్థానిక టీడీపీ నేతలతో చేతులు కలిపారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలన ,సంక్షేమ పథకాలను తాను గ్రామాల్లో పాదయాత్ర చేసి ప్రచారం చేస్తుంటే. ఎమ్మెల్యే రెడ్డి శాంతి కొందరు పార్టీ పెద్దలు కు చెప్పి అడ్డుకున్నారు అని లోతుగెడ్డ అన్నారు. తన ను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు ఎలాంటి లెటర్ రాలేదు అన్నారు కొన్ని పత్రికల్లో వార్తలు వచ్చాయి అన్నారు స్థానికులకు రానున్న ఎన్నికల్లో వైసీపీ టిక్కెట్ ఇవ్వండి అని అడగడం తాప్పా జిల్లా లో మరికొన్ని నియోజిక వర్గాల్లో కూడా వైసీపీకి టిక్కెట్‌లు అడిగి సమావేశాలు జరిపారు. అక్కడ లేని పార్టీ క్రమశిక్షణ చర్యలు తన ఒక్కడు మీద ఎందుకు అని వైసీపీ జిల్లా పెద్ద లకు లోతుగెడ్డ ప్రశ్నించారు తన సస్పెన్స్ పై వైసీపీ పెద్దలు స్పంథించాలని లోతుగెడ్డ అన్నారు.

ఎండల మల్లికార్జున స్వామి దర్శనం చేసుకున్న అచ్చెన్న

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి మండలం రావివలస గ్రామంలో కొలువైన శ్రీ శ్రీ ఎండల మల్లికార్జున స్వామి దేవస్థానమునకు మహాశివరాత్రి సందర్భంగా టెక్కలి శాసనసభ సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమం అనంతరం బీజేపీ, టీడీపీ, జనసేన పొత్తులు పై స్పందిస్తూ రానున్న ఎన్నికలలో మూడు పార్టీలు కలిసి పని చేస్తాయని తెలిపారు. మరొక గంటలో మోడీతో చంద్రబాబు మీటింగ్ ముగిసాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

నీ ఓటు నీ ఆయుదం

విశాలాంధ్ర - పలాస : ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కును అభివృద్ధి కోసం ఒక ఆయుదంగా ఉపయోగించుకోవాలని, ఓటు మన జన్మ హక్కు.. ఓటు హక్కుతో మన అభివృద్ధిని మనం సాధించుకోవాలని ఎంపిడివో మెట్ట వైకుంఠరావు సూచించారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్య కార్యాల యంలో మహిళలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎపిఎం బి.మల్లేశ్వరరావు, రైతు ఉత్పత్తి సంఘాల ఎపిఎం అప్పలనారసమ్మ తదితరులున్నారు.

శివాలయాల్లో మారు మ్రోగిన శివ నామస్మరణ

విశాలాంధ్ర - పలాస/వజ్రపుకొత్తూరు : శివరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం పలు శివాలయాల్లో భక్తుల శివ నామస్మరణతో మారు మ్రోగాయి. వజ్రపు కొత్తూరు మండలం శివసాగర్ బీచ్‌లోని శ్రీ నీలకంఠేశ్వర ఆలయం, వజ్రపుకొత్తూరు విశ్వేశ్వర ఆలయం, బెండి నందికేశ్వర ఆలయంతో పాటు తోటూరు, వంకులూరు, రాజాం, గరుడబద్ర, ధర్మపురం, గుల్లలపాడు, పాతటెక్కలి, అమలపాడు, కంబాలరాయుడుపేట తదితర గ్రామా ల్లోని ఆలయాల్లోనూ, కాశీబుగ్గ డెంకివీధి కాశీ విశ్వేశ్వర ఆలయం, మహదేవుపురం స్వయం భూ లింగేశ్వర ఆలయం, పలాస మండలం బొడ్డపాడు ఆల యంలో భక్తులతో కిటకిటలాడాయి. మహా శివరాత్రి శుక్రవారం కావడంతో భక్తులు రెట్టింపుగా పలాస నియోజక వర్గంలోని పలు శివాలయాల్లో అభిషేకం చేసేందుకు భక్తులు అర్ధరాత్రి నుంచే భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. శివున్ని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాల వద్ద భక్తుల సౌకర్యం కోసం బారికేడ్లు, మంచినీరు ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 2 గంటల వరకు భక్తులతో ఆలయాలు రద్దీగా ఉన్నాయి.

మందస : మహాశివరాత్రి పర్వదిన వేడుకులు అంగరంగ వైభవంగా జరిగాయి. మండలంలో ఉన్న శివాలయాల వద్ద హరహర శంభోశంకరా అంటూ భక్తులు కిటకిటలాడారు. ఆలయాలు వద్ద భజనలు, నారాయణ సేవా, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 3 గంటల నుంచే ఆలయాలు వద్ద భక్తులు బారులు తీరారు. ఆంధ్ర రాష్ట్రం మందస సమీపంలో ఉన్న మహేంద్రగిరులపై శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. గిరులపై ఉన్న పంచపాండవుల ఆలయంలో ఆంధ్రా ఒడిస్సా రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడాయి. రెండు రాష్ట్రాలకు చెందిన రోడ్డు రవాణా సంస్థలకు చెందిన ఆర్టీసి బస్సులను గిరులు దిగువ భాగం వరకు నడిపారు.

మందస : శివరాత్రి సందర్భంగా శివాలయంనకు వెళ్తున్న భక్తులకు రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలో హంసరాలి గ్రామ సమీపంలో వ్యాను బైక్ ఢీ కొన్నాయి. ఈ ఘటనలో బైక్‌పై శివాలయానికి వెళ్తున్న రామారావుతో పాటు మరో ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. వ్యాన్‌లో ఉన్న 10 మంది మహేంద్రం యాత్రీకలకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పలీసులు క్షతగాత్రుల్ని ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

పొందూరు : హిందువులు ఆధ్యాత్మిక పండగ మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకొని శుక్రవారం వేకువ జామున నుండి పరమశివుని పూజలు ఘనంగా నిర్వహించారు. పొందూరు, రాపాక, కొంచాడ, లైదాం, లోలుగు, బి కంచరాం, కింతలి, తొలపి, కనిమెట్ట, తానేం, దల్లిపేట గ్రామ శివాలయల్లో వేద పండితుల మహోత్సరణల మధ్య ఘనంగా పూజ నిర్వహించారు. ఆలయ ప్రాంగనాల్లో శివనామ క్షేత్రాలు మార్మ్రుగాయి. దేవాలయాల్లో విద్యుత్ అలంకరణ, భక్తుల రద్దీ దృశ్య స్వచ్ఛంద సంస్థలు స్వామి ప్రసాదాన్ని పంచిపెట్టారు. వాడ వాడలా శివ పూజలు నిర్వహించి ప్రజలు పునీతులయ్యారు. శివరాత్రి మహోత్సవాలు పురస్కరించుకుని నందివాడ బాల యోగేశ్వరుడు భక్తులకు దర్శనం కల్పించారు. ప్రజలు దర్శనానికి వేలాదిగా రావడంతో భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు.

కవిటి : మండలంలోని శైవ క్షేత్రాలు మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని భక్తులతో కిట కిటలాడాయి. ఈ మేరకు శుక్రవారం వేకువజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు శైవక్షేత్రాలకు పోటెత్తారు. దీంతో శైవ క్షేత్రాలు శివనామస్మరణతో కిటకిటలాడాయి. అనేక రూపాల్లో దర్శినమిచ్చే స్వామిని శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మండలంలోని జగతి జగదీశ్వరాలయం, కవిటి చంద్రశేఖర్ ఆలయం, బోరివంక రామ లింగేశ్వర ఆలయం, బల్లిపుట్టుగ భవాని శంకర ఆలయం, చిన్న కర్రివానిపాలెం, రాజపురం, కపాసుకుద్ది, తదితర గ్రామాల శైవక్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సంతబొమ్మాళి : మహాశివరాత్రి పర్వదినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి మండలం నౌపడ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆయుష్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం శుక్రవారము నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ ఫణి మాధవి భక్తులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిలక బృందా రవికుమార్ రెడ్డి , ఆలయ ధర్మకర్త సుగ్గు లతాదేవి , ఆసుపత్రి సిబ్బంది పద్మావతి, యోగా టీచర్ చంద్రశేఖర్, ఉషారాణి పాల్గొన్నారు.

సోంపేట : మహాశివరాత్రి వేడుకలు సోంపేట పరిసర ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. సోంపేటలో గల హరిహర క్షేత్రం, అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే ఈ సందర్భంగా యజ్ఞ హోమాలను నిర్వహించి పూర్ణాహుతి ఇచ్చారు. అలేఖ ప్రభువు స్వాముల ఆధ్వర్యంలో ఇందిరమ్మపేటలో ఘనంగా శివరాత్రి వేడుకలు నిర్వహించి విశ్వశాంతి యజ్ఞాన్ని నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. మొగలి కొత్తూరులోని రామలింగేశ్వర ఆలయం వద్ద శివరాత్రి వేడు కలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. దర్శనాల అనంతరం మధ్యాహ్నం భక్తులకు భారీగా అన్నప్రసాద వితరణచేపట్టారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఉదయం నుంచి భజన కాలక్షేపం జరిగింది. అలాగే వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం, గొల్లవీధిలోని శివాలయం, లోకనాధీశ్వ రాలయం, కాశీవిశ్వేశ్వరాలయం, జింకిభద్ర, బెంకిలి, పలాసపురం, బారువ, కొర్లాం తదితర గ్రామాల్లో శివాలయాలు భక్తులతో పోటెత్తాయి.

సీతయ్య ఫౌండేషన్‌లో..: సీతయ్య ఫౌండేషన్ వానప్రస్థాశ్రమంలో శివరాత్రి వేడుకలు దేదీప్యమానంగా నిర్వ హించారు. ఇక్కడ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బంకుపల్లి సురేష్‌శర్మ బృందంచే 121 హోమ గుండాలలో అగ్నిప్రతిష్ఠాపన చేసి మహామృత్యుంజయ సంపుటిక రుద్ర హోమం నిర్వహించారు. పెద్దసంఖ్యలో హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

సోంపేట : ఈ మండలం కొర్లాం గ్రామంలో శ్రీతారకేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కొత్తగా గ్రానైట్‌తో నిర్మించిన మండపాన్ని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు, హృదయం ఫౌండేషన్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావుచేతుల మీదుగా ప్రారంభించారు. తన సొంత నిధులు 50వేలు ఈ ఆలయ మండప నిర్మాణానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు దుద్ది శ్రీనివాస్ సేవా కార్యక్రమాలను కొని యాడుతూ ఆయనకు ఘనంగా ఆలయ ఆవరణలో సన్మానించారు. ఆ పరమ శివుని అనుగ్రహం శ్రీనివాస్‌పై ఎల్లవేళలా ఉంటూ సమాజ సేవకు ఆరోగ్యం ఐశ్వర్యం భగవంతుడు పెంపొందించాలని కోరారు.

జీ తెలుగులో ప్రేమ ఎంత మధురం, ఆర్య-అనుల నిండు నూరేళ్ల సావాసం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలతో అలరించే జీ తెలుగు తాజాగా పిఠాపురం వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. అశేష ప్రేక్షకాదరణ పొందుతున్న జీ తెలుగు సీరియల్స్ ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించిందనీ, అభిమాన ప్రేక్షకుల మధ్య ఘనంగా జరిగినట్లు తెలియజేశారు. ఆర్య-అనుల నిండు నూరేళ్ల సావాసం, ఈ నెల 10 వ తేది మధ్యాహ్నం 12 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. జీ తెలుగు ఇటీవల పిఠాపురంలో ప్రముఖ నటీనటులతో కార్యక్రమాన్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించిందన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ యాంకర్ శ్యామల వ్యాఖ్యాతగా వ్యవహరించగా విజయవంతంగా కొనసాగుతున్న 'నిండు నూరేళ్ల సావాసం', 'ప్రేమ ఎంత మధురం' నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించడమే కాకుండా పలు బహుమతులను కూడా పంచి వారి సంతోషంలో పాలుపంచుకున్నారన్నారు. ఈ రెండు సీరియల్స్ తమ నటనతో అలరిస్తున్న బాలనటుల ప్రదర్శనలు ప్రేక్షకులను మరింతగా ఆకట్టుకున్నాయి. జీ తెలుగు నటీనటులు తమ అభిమానులతో సెల్ఫీలు దిగడం, బహుమతులతో సర్ ప్రైజ్ చేయడంతోపాటు వారిని పలకరించి ముచ్చటించారు. దేవాలయాల సందర్శన నుంచి అభిమానుల ఇళ్లలో ఆనందాన్ని పంచడం వరకు ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులు చెరగని అనుభూతులు పంచారు. ఘనంగా జరిగిన ఈ సరదా సంబరాన్ని జీ తెలుగు వేదికగా మీరూ మిస్ కాకుండా చూసేయాలని కోరారు.

రెడ్డిక కులస్థుల హర్షం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే రెడ్డిక కులస్థుల సంక్షేమానికి తీసుకోబే చర్యలను తెలుగు దేశం-జనసేన ఉమ్మడి మ్యానిఫ్యాస్టో ద్వారా ప్రకటించడం పట్ల పార్టీలోని ఆ కులస్థులు తమ హర్షాన్ని వ్యక్తం చేసారు. ఈ మేరకు శుక్రవారం బెల్లుపడా-జాతీయ రహదారి వద్ద పార్టీ కార్యలయంలో సమావేశమై పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు, ఎమ్పీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించారు. నియోజకవర్గంలో రెడ్డిక రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు, పేదరికం ఎక్కువగా ఉన్నందున 100 యూనిట్లు ఉచిత విద్యుతు, సబ్సిడీతో పాడి రైతులకు ఆవులు మేకలు గొర్రెలు అందించే పథకాల ద్వారా చాలా మంది లబ్ధిపొందుతారని ఈ సందర్భంగా అన్నారు. తెలుగు దేశం పార్టీ రెడ్డిక సాధికారిక సమితి కన్వీనర్ కొండా శంకర్, పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆశి లీలారాణి, మాజీ ఎమ్పిపి దక్కత ఢిల్లీరావు, ఆశి చిరంజీవులు, బొడ్డా మణిచంద్ర ప్రకాష్, పిలక చిన్నా, పైల పురుషోత్తం, సాడి సహదేవ్ , పరపటి పరశురాం, దూపాన సునీల్, నందిక జాని, రెయ్యి జాని, దక్కత కామేష్, ఉప్పాడ ఉమాపతి, దూపాన వెంకట రావు, మోహన్, గిన్ని చిన్నా తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో విజయం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : తెలుగుదేశం-జనసేన పార్టీల పొత్తు కుదిరిన నేపథ్యంలో ఉమ్మడి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మేల్యే డాక్టర్ బెందాళం అశోక్ బరిలోకి దిగుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగు దేశం పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం జనసేన కార్యాలయానికి వెళ్ళి అక్కడ ఆ పార్టీ ఇన్‌చార్జి దాసరి రాజు సమక్షంలో జనసైనికులతో మాట్లాడారు. వారి మద్దతును సంపూర్ణంగా అందించాలని, రాబోయే రోజుల్లో అభివృద్ధి ఏమిటో నియోజకవర్గంలో చూపెడదామని అన్నారు. ఇరు పార్టీలు రాష్ట్ర సంక్షేమం కోసం పని చేసి ఉమ్మడిగా చాలా విజయాలు సాధించాల్సివుందని ఎమ్మేల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తిప్పన దుర్యోధన, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సాలిన ఢిల్లీ, తెలుగుదేశం పార్టీకి చెందిన పట్టణ అధ్యక్షులు కాళ్ళ ధర్మారావు, జిల్లా మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు ఎమ్డీ జిలానీ, మాజీ ఎమ్పిపి దక్కత ఢిల్లీరావు, పలువురు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, జనసేన మత్స్యకార విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగుల హరి బెహరా, బాసి భారతి, కంచిలి మండల పార్టీ అధ్యక్షుడు డొక్కరి ఈశ్వరరావు, ఇచ్ఛాపురం మండల అధ్యక్షురాలు దుర్గాశి నీలవేణి, శైలజ, మున్సిపాలిటి వార్డుల ఇన్‌చార్జ్‌లు దాసరి శేఖర్, రోకళ్ల భాస్కరరావు, కలియ గౌడొ, కర్రి నాగరాజు, ఎన్.రఘు, నీలాపు సతీష్, హేమంత్, చందు, జయరాం, క్రాంతి, ప్రదీప్, జానీ, సతీష్, ఢిల్లీ, కుమార్, సంజయ్ రౌలో, మన్మథ, ఈశ్వరరావు, హేమ చలపతి, ధనుంజయ్, బడే రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వరుని సన్నిధిలో భక్తుల సందడి

విశాలాంధ్ర - జలుమూరు : మండలం శ్రీముఖలింగం కొలువైన శ్రీముఖలింగేశ్వర స్వామికి భక్తుల తాకిడి పెరిగింది. శుక్రవారం మహాశివరాత్రి కావ డంతో శ్రీముఖలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక శ్రీముఖలింగేశ్వరుని ఆలయానికి వచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు అర్చకులు ఆశీర్వచనం చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పోలీస్ సిబ్బందికి విధుల నిర్వ హణ పలు సూచనలుచ చేశారు. అలాగే టీడీపీ రాజకీయ నేత, మాజీ ఎమ్మెల్యే బగ్గు లక్ష్మణరావు కుమారుడు బగ్గు శ్రీనివాసరావు సతీసమేతంగా ముఖలింగేశ్వరుని దర్శించుకున్నారు. వీరికి అర్చ కులు ఆశీర్వదించితీర్థ ప్రసాదాలు అందజేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - సోంపేట : సీతయ్య ఫౌండేషన్ ఆవరణలో శివరాత్రి సందర్భంగా జరిగిన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తులకు ప్రాణదాత బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో పద్మనాభపురం, శాసనాం గ్రామాలకు చెందిన యువకులు మజ్జిగను పంపిణీ చేశారు. అలాగే అన్నవరం హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు వివిధ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

విశాలాంధ్ర - అరసవల్లి : మహా శివ రాత్రి సందర్భంగా ఆయుష్ శాఖ, కమీషనర్ ఎస్.బి. రాజేంద్ర కుమార్ లగిం శెట్టి డా.వై .శేఖర్ రెడ్డి ఆర్డిడి ఆదేశానుసారం ఆయుష్ శాఖ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాల శ్రీకాకుళం వారిచే, శ్రీ ఉమారుద్ర కోటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం లో ఉచిత ఆయు ర్వేద వైద్య శిభిరం నిర్వ హించడం జరిగింది. ఈ వైద్యశిభిరంలో సీనియర్ వైద్యాధికారి డాక్టర్ .పి. జగదీష్, ఆలయానికి వచ్చిన భక్తులకు పరీక్షించి, కీళ్ళవాతము, గ్యాస్ట్రిక్, శ్వాశ కోశ సంబంధ వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంపౌండర్ జె.చంద్ర శేఖర్ రావు, యోగ గాయత్రి పి. మురళీకృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి తాపానికి మజ్జిగ పంపిణీ చేసిన అక్షయ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శుక్రవారం శ్రీకాకుళం నగరంలో ఉమా రుద్రకోటేశ్వర ఆలయం నందు అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో మహా శివరాత్రి సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ మేరకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ మేరకు అధ్యక్షుడి మధు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రా సేవలు కొనసాగిస్తామని, నేడు శివరాత్రి సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్లు, అలాగే నగరంలోను రద్దీగా ఉండే పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, అనిల్ కుమార్, కార్య దర్శులు సతీష్, పద్మభూషణ్ సాయి, బాలాజీ, ట్రెజరర్ ఉమా మహేశ్వర్ రెడ్డి సభ్యులు గోపాలరావు, బ్రహ్మాజీ, సురేష్ కుమార్, జె.ఎస్. రాజు, పి.శేషు, హిమశేఖర్, శాంతి, గౌతమి, మణికుమార్, గౌరీశంకర్, నాగరాజు, శ్రీను, గణపతి రావు, భవాని శంకర్, అనిల్, బి. జై. ప్రసాద్, అప్పలనాయుడు, జైకృష్ణ, మోహన్ రావు, జ్ఞానేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన శివాలయాలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : మహాశివరాత్రి సందర్భంగా పట్టణం, వివిధ గ్రామాల్లో శివాలయాలు శివ నామస్మరణతో మార్మోగ్రాయి. వేకువ ఝాము నుంచే ఆలయాల వద్దకు చేరుకున్న భక్తులు తొలి ఝాము దర్శనాలు చేసుకుని తరించారు. రోజంతా శివునికి ఆలయాల్లో సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలు, పండ్ల రసాలు, పాలు తదితరాలతో అభిషేకించి, అర్చనలు చేసారు. ఆల యాలను విద్యుత్ దీప కాంతులతో అలంకరించారు. సాయంత్రం ఆకాశ దీపాలు వెలిగించి పూజల్లో పాల్గొన్నారు. రాత్రి లింగోద్భవ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించి భక్తులకు దర్శన అవకాలు కల్పించారు. పట్టణంలో శ్రీ పాతాళసిద్ధేశ్వర హరగౌరీ శైవపీఠం, శ్రీ రత్నేశ్వరాలయం, శ్రీ చిదంబరేశ్వ రాలయం, శ్రీ ఉమా రామలింగేశ్వరాలయం, శ్రీ కాశీ విశ్వేశ్వ రాలయం, శ్రీ తారకేశ్వ రాలయం, శ్రీ ఖండేశ్వరాలయం, శ్రీ నీలకంఠేశ్వ, శ్రీ నర్మదేశ్వర, శ్రీ ఉమా మహేశ్వర తదితర ఆలయాల్లో భక్తులు కిటకిటలాడారు. శ్రీ చిదంబరేశ్వరాలయం వద్ద సాయంత్రం మహి ళలతో సామూహిక కుంకు మార్చనలు నిర్వహించారు. శ్రీ నర్మదేశ్వరాలయం వద్ద బ్రహ్మకుమారి లోలాక్షి ఆధ్వర్యంలో సృష్టి జీవ పరిణామ అంశాలను భక్తులకు వివరించి, ప్రేమ తత్వంలో భగవత్ ధ్యానంతో మెలగాలని కోరారు.

నాణ్యమైన హెల్మెట్లు వినియోగించండి



విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : రోడ్డు ప్రమాదాల బారిని పడి చాలా మంది ప్రాణాలు కోల్పో తున్న దురదృష్ట సంఘటనలు చోటు చేసు కుంటున్నాయని పట్టణ ఎస్సై సత్యన్నారాయణ అన్నారు. శుక్రవారం ఏ.ఎస్.పేట వద్ద ద్విచక్ర వాహన చోధకులకు అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు బద్రత నియమాలు పాటించాలని, ముఖ్యంగా నాణ్యమైన హెల్మెట్లు తప్పకుండా ధరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక శాతం తలకు తీవ్రమైన గాయాలవ్వడం, సరైన సమయంలో రక్తం అందుబాటులో లేకపోవడం వంటివే ప్రధాన కారకాలుగా ఉంటున్నాయని, చౌక రకం శిరస్త్రాణాల వల్ల ప్రయోజనాలు ఉండబోవని, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంటే ప్రాణాలకు భరోసా ఉండదని తెలిపారు.

అప్రమత్తతతోనే సైబర్ నేరాలు అరికట్టడం సాధ్యం

జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : అప్రమత్తత అవగాహన తోనే సైబర్ నేరాలు అరికట్టడం సాధ్యమని జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక పేర్కొన్నారు. అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆశ్రా)ఈ నెల 15న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, ఎచ్చర్ల లో ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న సైబర్ నేరాల అవగాహన సదస్సు గోడ పత్రికను ఎస్పీ కార్యాలయం లో ఆవిష్కరించారు. సోషల్ మీడియా కీలకం గా మారుతున్న ఈ తరుణంలో సైబర్ నేరగాళ్ల మోసాలకు పాలుపడుతున్నారని అలాంటి వాళ్ల వలలో చిక్కుకోవద్దని, వ్యక్తి గత విషయాల్లో గోప్యత పాటించాలని సూచించారు. ఉద్యోగాలు, లాటరీలు, బహుమతులు పేరుతో వచ్చే మెసేజ్ లింక్. లను స్పందించకుండాలని, ఎవరైనా మోసపోతే 1930 నంబర్కు ఫోన్ చెయ్యాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం లో స్వచంద సంస్థలు ముందుకు రావాలని పిలపునిచ్చారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కు కృషిచేస్తున్న ఆస్రా ప్రతినిధిలను అభినందించారు. ఈ కార్య క్రమములో ఆశ్ర జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంజి ఎజ్రా...శ్రీకాకుళం బార్ అసోసి యేషన్ న్యాయవాదులు, అశ్రా ప్రతినిధులు లఖినాన. రవికుమార్, కట్టా పార్థ సారథి .కిరణ కుమారు పాల్గొన్నారు.

టీపిడబ్ల్యు కమిటీ ప్రకటన

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీకి చెందిన తెలుగు ప్రొఫెషనల్ వింగ్ నియోజకవర్గ స్థాయి కమిటీని శు క్రవారం ఎమ్మేల్యే డాక్టర్ బెందాళం అశోక్ శు క్రవారం ప్రకటించారు. కమిటీ అధ్యక్షునిగా కంచిలి మండలానికి చెందిన మల్లా సిద్ధార్థ, కార్యదర్శులుగా పట్టణానికి చెందిన పైల నారాయణ, కవిటికి చెందిన సనపల క్రిష్ణ, కంచిలికి చెందిన బొడ్డ కిరణ్‌కుమార్‌లను పార్టీ నియమించినట్లు తెలిపారు. కొత్త కార్యవర్గ సభ్యులు శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు ఊనా సంతోష్‌తో కలిసి ఎమ్మేల్యేకు ధన్యవాదాలు తెలిపి, ప్రతిష్ఠాత్మక కమిటీలో తమను భాగస్వాములను చేసినందుకు తమ వంతు బాధ్యతగా పార్టీ ఉన్నతికి పాటు పడతామని స్పష్టం చేసారు.

లోతుగెడ్డను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం అన్యాయం

పార్టీకి రాజీ నామాలకు సిద్ధం అంటున్న పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు. నాయుకులు

విశాలాంధ్ర - కొత్తూరు : వైసీపీ జిల్లా కోశాధికారి, కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాద్‌రావును పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని తాము ఖండిస్తున్నాము అని కొత్తూరు మండలం వైసీపీకి చెందిన పలువురు ఎంపీటీసీలు. కొందరు సర్పంచ్‌లు, పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నుండి లోతుగెడ్డ సస్పెండ్ సమాచారం తెలుసుకున్న వీరు కొత్తూరు లో ఒక కళ్యాణ మండపం లో సమావేశం అయ్యారు. మండలంలో ఏ సమస్యలున్నా సహకరించిన నాయుకుడు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ అని వారన్నారు ఈ నేపథ్యంలో తమ నేత వైస్ ఎంపీపీ లోతుగెడ్డ రానున్న ఎన్నికలకు సంబంచి ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పార్టీకి రాజీనామాలు కూడా సిద్ధం అన్నారు. తామంతా ఆయన వెంట ఉంటాం అని అన్నారు. ఈ సమావేశంలో పది మంది వైసీపీ ఎంపీటీసీలు, పలువురు సర్పంచులు, వైసీపీ నాయుకులు ఈ సమావేశంలో పాల్గొని లోతుగెడ్డకు తమ సంఘిబావం తెలిపారు.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - సోంపేట : ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి, సీపీఐ మహిళ నేత పుక్కళ్ల అరేలమ్మ ఆధ్వర్యంలో ఈ మండలం ఎకువూరు గ్రామంలో గల వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అరేలమ్మ ఆధ్వర్యంలో మహిళలను పెద్దసంఖ్యలో ఆహ్వానించి మహిళా దినోత్సవం సందర్భంగా పలు భావాలను పంచుకున్నారు. పురుషులతో పాటు మహిళలు సమాజంలో సమానమేనని, మహిళల హక్కులకు, గౌరవానికి భంగం వాటిల్లకూడదని అన్నారు. మహిళలంతా ఆనందంగా, సంతోషంగా ఉండేలా భగవంతుని అనుగ్రహం ఉండాలని కోరారు.

శ్రీ ఎండల మల్లికార్జున స్వామి దర్శించుకున్న సత్యనారాయణ

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి మండలం రావివలస గ్రామంలో కొలువైన శ్రీ ఎండల మల్లికార్జున స్వామి ని శివరాత్రి సందర్భంగా దేవాదాయ కమిషనర్ ఎస్. సత్యనారాయణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సర్లాన సుధాకర్, సర్పంచ్ సర్లన బాలకృష్ణ, కార్య నిర్వహణ అధికారి వాకచర్ల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీ, పరమేశ్వరుల తిరువీధి ఉత్సవం



విశాలాంధ్ర - జలుమూరు : మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా జలు మూరు మండలం లింగాలవలస గ్రామంలో శ్రీ పార్వతీ సహిత వీరభద్రేశ్వర స్వామి వారి తిరువీధి మహోత్సవం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. గ్రామం లోని భక్తులు స్వామివారిని దర్శించు కుని తీర్థప్రసాదాలు స్వీకరించారు అలాగే ఈరోజు రాత్రి పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వహించబడునని ఆలయ అర్చకులు పొగిరి శంకరరావు తెలిపారు.

వ్యవసాయ కార్యాలయంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట వ్యవసాయ కార్యాలయంలో శుక్ర వారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోంపేట మండలంలో రైతు భరోసా కేంద్రాల్లో పని చేస్తున్న మహిళా సిబ్బందిని ఆహ్వానించి వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. వ్యవసాయ రంగంలో మహిళా ఉద్యోగుల సేవలు ఎంతో అమూల్యమైనవని అన్నారు.